# ప్రేమ లేఖ ::

రచన : ఎన్. జగోపాల్

ప్రియమైన "జ్యోతి",

హృదయేశ్వరికి "ప్రేమ" విధేయుడు వ్రాసుకొంటున్న "ప్రేమలేఖ" గడచిన ఆనంద "జీవితము"ను, అంటే మన "మొదటిరాత్రి" మధురస్మృతులను జ్ఞప్తికి తెచ్చుకుంటూయుంటే "స్వర్గసీమ"లో మునిగి తేలితిమా అన్నట్లు యుంది. కాని చంద్ర బింబానికి అడ్డంగా మబ్బులు వచ్చినట్లు, మన ప్రణయ జీవితానికి ఆటంకముగా వెదవ కాలేజీ తెరచినారు. అందుచేత నిన్ను వీడి రావలసి వచ్చినది. మన శరీరములు దూరమైనవిగాని నిత్యమూ నామనస్సంతయూ నీమీదే. నీవు "స్వప్నసుందరి" వలె నాతో నాట్యము చేస్తున్నట్లు కలలు వచ్చుచున్నవి. పఠించుటకు పుస్తకము తెరచే సరికి ప్రతీ పేజీలోను గులాబీ రేకుల కంటె సున్నితమైన నీ పాలబుగ్గలు, ఆ కొన తేరిన నీ ముక్కు, చిరునగవులు చిందుతున్న నీ మోము; వాలు చూపులతో వాడిగా చూస్తున్నట్లు నీ వంపులు తిరిగిన సుందర విగ్రహము ప్రత్యక్షముగ కళ్లకు కట్టినట్లు కనబడుతూ యుంటే చదువుట ఎట్లా సంభవము ప్రేయసీ! అటువంటి నీ సుందర విగ్రహాన్ని మాటలలో వర్ణించుటకు "కవి" నిక్కడతానే! చిత్రించి తాత్కాలికానందము పొందుటకు చిత్రకారుడిని కూడ కానే! పోనీపో "కీలుగుఱ్ఱము" అయిన లేక "పాతాళభైరవి" యైన యుంటే నీ దగ్గరకువచ్చి వ్రాలగలను. కాని అది ఎట్లా సంభవము? "బ్రతుకు తెరువు" చూచుకొనుటకై చదువు చుంటినిగాని నీ ఎడబాటు సహించగలనా! ఇది నా బాహ్యావస్థ. కాని నా పరిస్థితులెట్లున్నవో గ్రహింపలేక యున్నాను. నీకు నాకు మించిన ప్రణయవేదన యుండునని తలచుచున్నాను. నీపైయున్న "ప్రేమ"ను వర్ణించుటకు ఎన్ని "ప్రేమలేఖ"లయినను చాలవు. మొన్న మీ అన్నా చెల్లెలు ఇచ్చటకు వచ్చేరు. మిలటరీ డ్రస్‌లో యుండుటవలన మీ అన్నను గుర్తు పట్టలేక పోయాను. ఎవరా ఈ "పరదేశి" అనుకున్నాను. మీ చెల్లెలు "మల్లీశ్వరీ"కి "బిందుగారబ్బాయి"కి పెండ్లి నిశ్చయ మయినదట. కాని మీ చెల్లెలు వంటి "పెంకిపిల్ల"కు "బిందుగారబ్బాయి" తగడు. "పెళ్లికూతురు" కళ అంతా మీ చెల్లెలు. లో మూర్తీ భవించియుంది. "అత్తింటి కాపురం"లో ఆమె అల్లరి కడుతుంది.

"దీక్ష"తో వ్రాసి "గృహలక్ష్మి" పత్రికకు పంపిన నీరచన "రోజులు మారాయి" చదివితిని. "పల్లె పడుచు" వయినప్పటికి ఎడ్యుకేటెడ్ "గర్ల్" వలె "సంఘం" లోని లోటు పాట్లును బాగుగా విశదీకరించితివి. కదనిండా "పల్లెటూరు" వాతావరణమే. ఔనట్టు మరచేను. మొన్న నీవు వ్రాసిన ఉత్తరంలో ఆకరున ఇట్లు మా "దాసి" అని వ్రాసితివి నాకు చాల కోపంవచ్చింది. "ప్రియురాలు" అని ఎందుకు వ్రాయకూడదు. పోనీ "ఇల్లాలు" అవో లేక "దర్మపత్ని" అనో వ్రాసిన బాగానే యుండును. మొన్న "తాహశీల్దారు" గారి అమ్మాయి "లక్ష్మి" ఇచ్చటకు వచ్చినది. ఆమె సరాసరి నీపోలికే మీరిద్దరు "ఒక తల్లి పిల్లలు" వలె యుంటారు. మీ "తండ్రి" దగ్గరనుండి ఉత్తరములు వచ్చుటలేదు. మీ మేనమామ "దేవదాసు" కూడ సరిగా ఉత్తరములు వ్రాయుటలేదు మొత్తంమీద "అంతా ఇంతే", ఇచ్చట ఉన్నవాళ్లు ఇంచు మించు "అంతా మనవాళ్లే" ఇంతే సంగతులు. నా తరువాత ఉత్తరములో ఎక్కువగా గ్రహించగలవు. నా ప్రయివేటు అడ్రసుకు ఉత్తరము వ్రాయవలెను.

